**ప్రపంచ సుగంధ ద్రవ్య సంస్థ, అఖిల భారత సుగంధ ద్రవ్యాల ఎగుమతిదారుల ఫోరం మరియు తెలంగాణ రాష్ట్ర ఉద్యాన శాఖ సంయుక్తంగా 11.11.2019 న నిర్వహించిన జాతీయ సుస్థిర సుగంధ ద్రవ్య కార్యక్రమం పై పత్రికా సమాచారం.**

- ప్రపంచ వ్యాపారం మరియు వాణిజ్యంలో సుగంధ ద్రవ్యాలు ముఖ్యమైన పంటలు.
- మార్కెట్ ధరల అనిశ్చిత, ప్రతికూల వాతావరణ పరిస్థితులు మరియు చీడ పీడల వంటి అనేక సమస్యలు ప్రపంచవ్యాప్తంగా రైతులకు సవాలుగా మారుతున్నాయి.
- ఎక్కువగా వాడబడుతున్న రసాయనిక ఎరువులు, క్రిమి సంహారకాలు, ఒకే పంట పద్ధతి మరియు అడవుల మరియు నివాసస్థలాల నష్టం వంటి పెద్ద సమస్యలు జీవవైవిధ్యం యొక్క నష్టానికి దారి తీస్తున్నాయి.
- వాతావరణ మార్పు, తక్కువ ఉత్పాదకత, తగ్గిపోతున్న నీటి వనరులు, విపరీతమైన అడవుల నష్టం, తగ్గిపోతున్న భూసారము, పారిశుధ్య మరియు ఫైటోసానిటరి సమస్యలు (ఎస్.పి.ఎస్), కీటకనాశని అవశేషాలు మొదలైన అంశాలు సుగంధ ద్రవ్యాల రంగాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి.
- ముఖ్యంగా మన దేశంలో చిన్న సన్నకారు రైతులు ఈ సుగంధ ద్రవ్యాలను పండిస్తుండడంతో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉన్నది.
- సుమారు 52 రకాల సుగంధ ద్రవ్యాలను పండిస్తుండగా వాటిలో ముఖ్యమైన 11 రకాలు వాణిజ్యపరంగా ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి.
- భారతదేశంలో సుమారు 9 మిలియన్ టన్నుల సుగంధ ద్రవ్యాలు ఉత్పత్తి జరుగుతుండగా దానిలో 10% మాత్రమే ఎగుమతి అవుతున్నది.
- ప్రపంచ సుగంధ ద్రవ్యాల మార్కెట్ షేర్ లో 40% కన్నా ఎక్కువగా లెక్కకు చేరుతూ, సుగంధ ద్రవ్యాల భారతీయ వార్షిక ఎగుమతుల విలువ రూ.17,700 కోట్లు ఉండగా, అమెరికా, యూరోప్, జపాన్, మిడిల్ ఈస్ట్ మరియు ఈస్ట్ ఆసియా దేశాలకు ఎగుమతి చేయబడుతున్నాయి.
- అయితే, సుగంధ ద్రవ్యాలలో ముఖ్యంగా సానిటరి మరియు ఫైటో సానిటరి సమస్యలు మరియు ఇతర కలుషిత పదార్థాల వలన కొన్ని సందర్భాలల్లో దిగుమతి చేసుకునే దేశాలు నిరాకిరించటం మరియు సరుకును పోర్ట్ లలోనే నిలిపివేయటం జరుగుతున్నది.
- ఈ సమస్యల వలన వినియోగదారుల ఆరోగ్యంపై ప్రభావం చూపడమే కాకుండా ఆర్థిక విషయాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి.

- అంతే కాకుండా భారతదేశం సుగంధ ద్రవ్యాల వినియోగంలో అగ్రస్థానంలో ఉంది మరియు సుమారు లక్ష కోట్ల మార్కెట్ విలువ ఉన్నట్లు అంచనా.

- వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ప్రపంచ సుగంధ ద్రవ్య సంస్థ (WSO), అఖిల భారత సుగంధ ద్రవ్యాల ఎగుమతిదారుల ఫోరం (AISEF), భారతీయ సుగంధ ద్రవ్యాల బోర్డు (SPICE BOARD), IDH మరియు GIZ చొరవ తీసుకుని సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి మరియు పరిశ్రమ లో ఉన్న సవాళ్లను పరిష్కరించడానికి ఈ జాతీయ సుస్థిర సుగంధ ద్రవ్య కార్యక్రమం కి నాంది పలకటం జరిగింది.

- ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం దేశంలో సుగంధ ద్రవ్యాలు ఎక్కువగా పండిస్తున్న ప్రాంతాలల్లో ఆహార భద్రత మరియు సుస్థిరత మీద కేంద్రీకరించడం మరియు 2025 కల్లా దేశంలో పండిస్తున్న సుగంధ ద్రవ్యాలను 25% వరకు సుస్థిరంగా చేయడం (vision 25:25).

- ఈ కార్యక్రమంలో సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి మరియు పరిశ్రమకు సంబందించిన అందరిని అనగా రైతు సమూహాలు/ ఎఫ్ పి ఓ లు / రైతు సంఘాలు/ రైతులతో పని చేస్తున్న ఎన్ జి ఓ లు, ఎగుమతిదారులు, ప్రాసెసర్స్, ట్రేడర్స్, నాణ్యతా రెగ్యులేటర్లు, వ్యవసాయ పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఆర్థిక సంస్థలు మరియు సంభంధిత రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యంతో ఒక నెట్ వర్క్ ని ఏర్పాటు చేయడం జరుగుతుంది.

- తెలంగాణ రాష్ట్రంలో సుమారు 3.33 లక్షల ఏకరాలల్లో సుగంధ ద్రవ్య పంటలైన పసుపు మరియు మిర్చి పండిస్తూ 6.65 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో దేశంలో ప్రముఖ రాష్ట్రంగా ఉన్నది.
- అయితే తక్కువ కర్క్యూమిన్ ఉన్న రకాలు పండించటం, సరియైన యాజమాన్య పద్ధతులు మరియు ఎగుమతులకు అవసరమైన నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వలన రైతులు తగినంత ఆదాయం పొందలేక పోవడం జరుగుతున్నది.

- తెలంగాణ రాష్ట్ర ఉద్యాన శాఖ పసుపు రైతుల సర్వోతోముఖాభివృద్ధికై ఎక్కువ కర్కుమిన్ ఉన్న రకాలు సరఫరా, ప్రదర్శన క్షేత్రాలు, ఎత్తుమడుల పద్ధతి, చిప్ పద్ధతి, డ్రిప్ ఇరిగేషన్, ఫర్టిగేషన్, యాంత్రికరణ మొదలైన అనేక పథకాలను చేపట్టడం జరిగింది.

- అయితే సుగంధ ద్రవ్య రైతుల (ముఖ్యంగా పసుపు మరియు మిర్చి) ఆదాయం మరింతగా పెరగడానికి మరియు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు లభ్యమయ్యేలా ప్రపంచ సుగంధ ద్రవ్య సంస్థ మరియు ఇతర సంస్థల చొరవతో చేపడుతున్న ఈ జాతీయ సుస్థిర సుగంధ ద్రవ్య కార్యక్రమంలో

ఉద్యాన శాఖ భాగస్వామ్యంతో 11.11.2019 రోజున తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించడం జరిగుతున్నది.

- ఈ కార్యక్రమం యొక్క ప్రతిపాదిత విధానాలు :
  - అవగాహనని పెంచడానికి వ్యక్తిగత మరియు చిన్న సమూహాలల్లో స్టేక్ హోల్డర్స్ తో సమావేశం కావడం.
  - చివరి వినియోగదారులతో, రిటైల్ బ్రాండ్స్ మరియు ఎగుమతిదారులతో రైతులకు ప్రత్యక్ష మార్కెట్ లింకేజీని స్థాపించడం. సుస్థిర వ్యవసాయ విధానాలను పాటించే విధంగా ప్రోత్సహింపబడిన రైతు ఉత్పత్తి సంస్థలు (ఎఫ్. పి. ఓ / ఎస్ పి ఎస్ )
  - పెద్ధ సెంటర్స్ రోడ్ షోలు నిర్వహించడం మరియు అందరూ వ్యాపార బృందాలను మరియు రైతులను / ఎస్ పి ఎస్ లను వారి ఆసక్తులను మరియు విషయాలను ఈ వేదిక మీద మాట్లాడమని ఆహ్వానిచడం వంటివి.
  - సుస్థిర జీవవైవిధ్య ఉత్పత్తి ప్రమాణాలపై శిక్షకులకు మరియు రైతులకు వారి ప్రాంతీయ భాషలో శిక్షణనివ్వడం.
  - వ్యవసాయ మంత్రిత్వ శాఖ, భారతీయ నాణ్యతా కౌన్సిల్ మరియు ఏక్ ఎన్ ఎన్ ఏ ఐ కి సుగంధ ద్రవ్యాలలో సుస్థిరత మరియు జీవ వైవిధ్య అంశాలకు సంబంధించిన జాతీయా ప్రమాణాలను నెలకొల్పడంలో సహాయపడడం.

- ఈ కార్యక్రమం చిన్న మరియు సన్నకారు రైతుల సుగంధ ద్రవ్య ఉత్పత్తి యొక్క సురక్షతను, ఉత్పాధకతను గణనీయంగా మెరుగుపరిచేందుకు తోడ్పడుతుంది. అలాగే ప్రాంతీయ, దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో వీరి ఉత్పత్తుల అమ్మకానికి అవకాశాలు పెరుగుతాయి.

- ఈ కార్యక్రమంలో జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి మరియు ములుగు జిల్లాలనుండి అభ్యుదయ మరియు రైతు సమూహాల (FPO) ఏర్పాటుకు ఆసక్తి కలిగిన రైతులు, FPO ప్రతినిధులు, ఎగుమతి దారులు, ప్రాసెసర్స్, ట్రేడర్స్ సుమారు 100 మంది పాల్గొనడం జరిగింది.

- ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యాన సంచాలకులు శ్రీ ఎల్ వెంకట్రామ్ రెడ్డి గారు మాట్లాడుతూ పసుపు మరియు మిర్చి రైతులు సంఘటితమై రైతు సమూహాలు (FPO)ఏర్పాటు చేసోవడం వలన మార్కెటింగ్ అవకాశాలతో పాటు అనేక లాభాలు మరియు అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు మరియు వారి ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసుకొనుటకు ఉద్యాన

శాఖ, నాబార్డ్, APEDA మరియు జాతీయ సుగంధ ద్రవ్యాల బోర్డు (SPICE BOARD) సహకారం అందిస్తుందని తెలిపారు.

- ఈ కార్యక్రమం ద్వారా పసుపు మరియు మిర్చి పంటలల్లో సుస్థిర వ్యవసాయం, రైతు సమూహాల వలన ఉపయోగాలు, మార్కెటింగ్ లింకేజెస్ మరియు ఎగుమతి అవకాశాల గురించి  తెలుసుకున్నామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు పేర్కొన్నారు.

- అలాగే  ప్రపంచ సుగంధ ద్రవ్య సంస్థ, అఖిల భారత సుగంధ ద్రవ్యాల ఎగుమతిదారుల ఫోరం, IDH మరియు GIZ ప్రతినిధులు, భారతీయ సుగంధ ద్రవ్యాల బోర్డు (SPICE BOARD), నాబార్డ్, APEDA అధికారులు, వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు మరియు ఉద్యాన శాఖ మరియు మార్కెటింగ్ అధికారులు పాల్గొనడం జరిగింది.

**ఉద్యాన సంచాలకులు**

**ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ**